Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 288 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 1 - 7 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

**- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి - మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం - టెక్నాలజీ వినియోగంతో కట్టుదిట్టంగా ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ - గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**





**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళలాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్‌పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు.

**టెక్నాలజీతో ఇసుక సరఫరా కట్టుదిట్టం**

రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరాపై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖలో ఇద్దరు అధికారులకు ఘన వీడ్కోలు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమాచార పౌర సంబంధాల శాఖలో 34 ఏళ్లపాటు సుదీర్ఘ సేవలు అందించి పదవీ విరమణ చేసిన అకౌంట్స్ ఆఫీసర్ పి.సుదర్శన్ రావు, రిసెప్షనిస్ట్ కె.సోమశేఖర్‌లకు ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణంలో ఉన్న డా.నందమూరి తారకరామారావు పరిపాలనా భవనం రెండవ అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో, అంకితభావంతో విశిష్ట సేవలందించిన ఇద్దరు అధికారులు ఉద్యోగ విరమణ చేశారు. గణాంక విభాగంలో అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన పి.సుదర్శన్ రావు, రాష్ట్ర సమాచార కేంద్రంలో రిసెప్షనిస్ట్‌గా సేవలందించిన కె.సోమశేఖర్‌లు వారి 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవను విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జాయింట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, సహాయ సంచాలకులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, గణాంక విభాగ అధికారులు పలువురు ఉన్నతాధికారులు, సుదర్శన్ రావు, కె. సోమశేఖర్‌లు తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధత, బాధ్యతాయుత సేవాభావంతో శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వారు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి అనుభవం, సేవలు శాఖకు చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. వారి అనుభవాలను, మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులను శాఖ తరపున శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్ర రావు, షేక్. మహబూబ్ భాషా, పి. తిమ్మప్ప, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, కె. నారాయణ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, ఎస్వీ మోహన్ రావు, డా. కే. తిరుపాలయ్య, జేఏవో నాగరాజు, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ (ఎఫ్ఏసీ) పి. కిరణ్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ వివిధ విభాగాల అధికారులు, ప్రాంతీయ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, అకౌంట్స్ అధికారుల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖపట్నంకు వచ్చిన రాష్ట్రపతి






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనే నిమిత్తం విశాఖపట్నం చేరుకున్న భారత రాష్ట్రపతికి ఐ.ఎన్.ఎస్. డేగా వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,



స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత స్వాగతం పలికిన వారిలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, చింతకాయల విజయ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఉన్నారు.




## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో పవన్ కళ్యాణ్ భేటీ

**- తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై చర్చ**

**- ఆంధ్రప్రదేశ్‌కి రెండు ఆడ పులులు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు**





**ముంబై :** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మంగళవారం ముంబైలోని మహారాష్ట్ర ముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య ఫలవంతమైన చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యు పరమైన సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. వారు అందిస్తున్న సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. తూర్పు కనుమల్లో ఆడ పులుల ప్రవేశంతో అంతర సంతానోత్పత్తి సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి, పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుంది. తద్వారా తూర్పు కనుమలలో ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుంది. శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయన్న అంశాన్ని ఈ సంయుక్త సంరక్షణ కార్యచరణ ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం తూర్పు కనుమలలో పులుల దీర్ఘకాలిక సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని విశ్వసిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మాకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కి కూడా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వన్యప్రాణి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు వెళ్తామ"న్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో స్టార్స్ పథకం కింద ఉచిత ప్రవేశాలు

**- సమ్మిళిత, సమాన విద్యకు విఐటీ-ఏపీ కట్టుబడి ఉంది : వైస్-చాన్సలర్ డా॥ పి.అరుళ్‌మొళివర్మన్**









**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే తన నిబద్ధతను మరోసారి చాటుతూ, విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మకమైన స్టార్స్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలకు చెందిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 50 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు విఐటీ-ఏపి విశ్వద్యాలయంలో ఉన్నతవిద్య అభ్యసించడానికి ప్రవేశాలు కల్పించారు. ఎంపికైన ఈ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు మరియు హాస్టల్ ఫీజులపై 100 శాతం మినహాయింపు కల్పించడం ద్వారా ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుంది. విఐటి గౌరవ చాన్సలర్ డా॥ జి.విశ్వనాథన్ రూపకల్పన చేసిన స్టార్స్ పథకం 2008లో విఐటీ, వెల్లూరులో ప్రారంభమైంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం దీని ప్రధాన లక్ష్యం. 2017లో విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అర్హులైన విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చి వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ డా॥ పి.అరుళ్‌మొళివర్మన్ మాట్లాడుతూ, "విద్య జీవితాలను మార్చే శక్తిని కలిగి ఉంటుంది. పేదరికపు చక్రాన్ని ఛేదించే అత్యంత ప్రభావవంతమైన సాధనం విద్యే. మా స్టార్స్ విద్యార్థుల్లో చాలామంది రోజువారీ కూలీలు, చిన్న మరియు సన్నకారు రైతులు, గృహ కార్మికులు, అలాగే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారు. అలాంటి కుటుంబాలకు ఉన్నత విద్య ఒక అందని అవకాశంగా కనిపిస్తుంది. ూాూా పథకం ద్వారా వారి ప్రతిభను గుర్తించి, నాణ్యమైన విద్యతో వారిని సాధికారులుగా తీర్చిదిద్ది, భవిష్యత్తులో దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే బాధ్యతాయుతమైన పౌరులు, నాయకులుగా తీర్చిదిద్దేందుకు విఐటీ-ఏపీ కట్టుబడి ఉంది" అని అన్నారు. అర్హత ఉన్న ఏ విద్యార్థి కూడా కేవలం ఆర్థిక పరిమితుల కారణంగా నాణ్యమైన విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా॥జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ, "ప్రతిభ అనేది ఎప్పుడూ ఆర్థిక పరిస్థితుల వల్ల పరిమితం కాకూడదని విఐటీ-ఏపీలో మేము విశ్వసిస్తున్నాం. అర్హులైన విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించి, విద్య ద్వారా వారిని సాధికారులుగా తీర్చిదిద్దాలనే మా దృష్టికి స్టార్స్ పథకం ప్రతిబింబం. ఈ ప్రతిభావంతులైన విద్యార్థులను విఐటీ-ఏపీ కుటుంబంలోకి ఆహ్వానించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. వారి విద్యా ప్రయాణమంతా వారికి అండగా నిలవడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ మనోజ్ కుమార్ మిశ్రా, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో రహదారి ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్సపై ఎన్‌హెచ్‌ఏఐ శిక్షణ



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) విజయవాడ ప్రాంతీయ కార్యాలయ అధికారి ర ఆర్.కె. సంగ్, ఐఈఎస్, సీజీఎం (టెక్) ఆదేశాల మేరకు, పీఐయూ-ఒంగోలు పరిధిలోని ముపప వరం ప్రగామ సచివాలయం ప్రాంగణంలో సంహపురి ఎక్స ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రపథమ చికిత్స మరియు ప్రామా అవగాహన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రహదారి ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన త్మణ చరాలు, క్షత్గాప్రులకు ప్రాథమిక చికిత్స అందంచే విధానం, సీపీఆర్ నిర్వహణ, రర తప్రావానీ నియంత్రించే పద్ధులు, అత్యవసర పరిస్థి వేగంగా సపందంచే విధానాలై నిపుణులు ప్రత్యక్ష ప్రపద్రశ నలదావర్య అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను ప్రజలకు అందించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, ప్రాజెక్ట్ హెడ్ ర జైర్యం అమర్ బాబు, రూట్ ఆపరేషన్ మేనేజర్ సంగర్యవు, ఎన్విరాన్‌మెంట్, హెల్త్ అండ్ సేఫ్ట్ బందం సభ్యాలు, గ్రామసుథలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, పాల్గొని ప్రగామసుథలు మరియు అధికారులు ఈ వినూత్న కార్యక్రమం అభినందస్తత, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాల్లో కూడా నిర్వహించాలని ఆకాంక్షించారు.

# వేంపాడులో రూ.2 లక్షలతో బస్సు షెల్టర్ నిర్మాణం

**- వేంపాడు బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు**

**- దాత సహకారానికి గ్రామస్తుల అభినందనలు**





**ఉంగుటూరు, (రాజధాని వార్తలు):** ఉంగుటూరు మండలం పరిధిలో వేంపాడు గ్రామంలో రెండు లక్షల రూపాయలతో బస్సు షెల్టర్‌ను నిర్మించడం జరిగినది. దాతల సహకారంతో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన నూతన బస్సు షెల్టర్‌ను సోమవారం ఆర్టీసీ అధికారులు, గ్రామ పెద్దలు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాతలు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం మరియు బస్ షెల్టర్ నిర్మాణం సంతోషకరంగా ఉందని అన్నారు. ఇకపై ప్రయాణికులు ఎండ, వర్షం నుండి రక్షణ పొందుతూ బస్సు ప్రయాణం కొరకు వేచి ఉండుటకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం బస్సు డిపో మేనేజర్ శివాజీ మరియు సూపర్వైజర్ మధు, కంట్రోలర్ బాబురావు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కీ.శే. మునగా కోటేశ్వరరావు (తండ్రి) కీ.శే. మునగా వెంకటరత్నమ్మ (తల్లి) కీ.శే. మునగా నాగమణి (భార్య) వారి జ్ఞాపకార్థంగా మునగా సుభాష్ చంద్రబోస్ బస్సు షెల్టర్‌ను నిర్మించారు.

# పోష్ చట్టం--2013 పై విస్తృత అవగాహన కల్పించాలి

**- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**









**గుంటూరు, (రాజధాని వార్తలు):** మహిళలు కార్యాలయాల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణంలో విధులు నిర్వహించేలా చూడడం ప్రతి సంస్థ బాధ్యత అని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన పోష్ చట్టం-2013 అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కారం కోసం రూపొందించిన పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కార్యాలయాల్లో సమానత్వ వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల్లో అంతర్గత కమిటీలు సక్రమంగా పనిచేయకపోవడం విచారకరమన్నారు. కార్యాలయంలో వేధింపులకు గురైన వారు ధైర్యంగా బయటకు చెప్పగలిగే పరిస్థితులు ఆయా కార్యాలయాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు. పని ప్రదేశాల్లో సురక్షితమైన వాతావరణం లేకపోతే మహిళలు ముందంజలో ఉండలేరని అన్నారు. అదేవిధంగా భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన కేంద్రీకృత డిజిటల్ వేదిక షీ బాక్స్ పోర్టల్ (లైంగిక వేధింపుల ఎలక్ట్రానిక్ బాక్స్) ద్వారా లైంగిక వేధింపుల ఫిర్యాదులను నమోదు చేయడానికి, పర్యవేక్షించడానికి అవకాశం ఉందన్నారు. వేధింపులకు గురైన మహిళలు భయాన్ని వీడి ముందుకు వస్తే మహిళా కమీషన్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పోష్ చట్టం గురించి అవగాహన కలిగించే పోస్టర్‌ను ఇతరులతో కలసి మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ అడ్వైజరీ సభ్యురాలు సూయజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసూన, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా పాల్గొని పోష్ చట్టం అమలు, మహిళల హక్కులు, భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగరాయ మెడికల్ కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సత్యస్వరూప్

**- స్వగ్రామంలో డాక్టర్ సత్యస్వరూప్‌కు ఘన సత్కారం**







**కరప, (రాజధాని వార్తలు):** వైద్య సేవలతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మేడిశెట్టి సత్యస్వరూప్‌కు స్వగ్రామమైన కరపలో సోమవారం రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు ఘన సత్కారం నిర్వహించారు. ఇటీవల కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీపై వచ్చిన సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అంతకుముందు డాక్టర్ సత్యస్వరూప్ గ్రామంలోని దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సత్కార కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ, ఇటీవల వరకు శ్రీకాకుళం మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ సత్యస్వరూప్ కరోనా మహమ్మారి సమయంలో అనేక మందికి వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడారని కొనియాడారు. శ్రీకాకుళంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ స్వగ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో వైద్య సలహాలు, సేవలు అందిస్తూ అండగా నిలిచారని ప్రశంసించారు. డాక్టర్ సత్యస్వరూప్ స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యస్వరూప్ మాట్లాడుతూ తనపై అపారమైన ప్రేమాభిమానాలు చూపిన గ్రామస్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆదరణ తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో చండీ హోమ పూజలు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణ ఇలవేల్పు అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం చండీ హోమం పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా లోక కళ్యాణార్థం, ఆషాడ మాస పూజల ప్రారంభంలో భాగంగా ఈ చండీ హోమ పూజలు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ఆశాధులు, వేద పండితులు ఈ చండీ హోమ పూజలను చేపట్టి పూర్ణాహుతితో ముగించారు. ఈ పూజలో ఆలయ ధర్మకర్తలు, ప్రముఖులు భక్తులు పాల్గొనగా వారికి అమ్మవారి ప్రత్యేక దర్శనంతో పాటు, ప్రసాదాలను ఆలయ సిబ్బంది అందజేశారు.

## కరీముల్లా కవిత్వం

## దీపం రెక్క

ఓరిమి, ఓటమి ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?
అందరిముందూ, అన్నిసార్లూ అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా! భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో! ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం ఇక పద..!

# గరికపాటి చంద్రను పరామర్శించిన జనసేన నాయకులు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** తిరుపతి స్విమ్స్‌లో చికిత్స తీసుకుంటున్న జనసేన నాయకుడు గరికపాటి చంద్రను నియోజకవర్గం జనసేన నాయకులు ట్రస్ట్ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా గరికపాటి చంద్ర త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత ఉత్సాహంతో కొనసాగాలని నరేంద్ర దండి ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి జనసేన నాయకుడు గరికపాటి చంద్ర దీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాళ్ల నొప్పులకు చికిత్స పొందుతూ స్విమ్స్, తిరుపతిలో ఆయుర్వేద వైద్యం తీసుకుంటున్న విషయం తెలుసుకుని పరామర్శించడం జరిగిందన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆయుర్వేద ఔషధాలు, ఫిజియోథెరపీ, మసాజ్ థెరపీ ద్వారా ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తున్నట్లు తెలిసిందని చెప్పారు. సంపూర్ణ ఆరోగ్య సాధన కోసం మరో వారం రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగించాల్సి ఉందని వైద్యులు సూచించినట్లు వివరించారు.ఆయుర్వేద వైద్యంపై విశ్వాసం ఉంచి ఆరోగ్య పునరుద్ధరణ దిశగా సానుకూల నిర్ణయం తీసుకున్న గరికపాటి చంద్రని అభినందించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, అదే అంకితభావంతో జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజాసేవ కోసం మరింత ఉత్సాహంతో తిరిగి కార్యాచరణలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, జనసేన సీనియర్ నాయకులు దండి రాఘవయ్య, నాయకులు లక్ష్మణ్, నవీన్, బొక్కిసం వెంకట్రామయ్య తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలి


## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా - సీఎం పర్యటన విజయవంతానికి నాయకుడు కృషి చేయాలి : ఎమ్మెల్యే సునీల్ కుమార్

**నెల్లూరు జిల్లా, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 1న గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలంలోని పునపరివారిపాలెంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న యంత్రాంగం, ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోంది. సోమవారం పర్యటనా స్థలాన్ని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతంలో ఎటువంటి చిన్నపాటి లోటుపాట్లు ఉండకూడదని గూడూరు ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ అధికారులను కోరారు. ముఖ్యమంత్రి రాకను పండగలా నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వ యంత్రాంగం, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దే శం చేశారు. సీఎం పర్యటనతో స్థానిక ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తూ, 'ప్రోటోకాల్' విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. హెలిప్యాడ్ నిర్మాణం, బారికేడింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌లతో అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల్లో రాజీ పడకూడదని, త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మున్సి



పల్/పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. అత్యంత కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను ఒక సవాలుగా తీసుకుని, ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ గుండాల లీలావతి రాష్ట్ర టిడిపి కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, డీఆర్డీఏ పీడీ నాగరాజ కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డీపీవో వసుమతి, పౌరసరఫరాల శాఖ డీఎం అర్జున రావు, డీఎస్ఓ పుల్లయ్య, డీఎస్పీ గిరిధర్ తదితర జిల్లా స్థాయి అధికారులు, పెన్నార్ పరిశ్రమ డైరెక్టర్ గంటా మధుకృష్ణ, ఇంకా పలువురు ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను గంటల వ్యవధిలోనే గుర్తించిన పోలీసులు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తుమ్మలగుంట ప్రాంతానికి చెందిన లిఖిత్ సాయి 12, ఉదయ్ సాయి 8 స్కేటింగ్‌కు వెళుతున్నట్లు ఇంటి నుంచి బయలుదేరి రైల్వే స్టేషన్‌లో సైకిళ్లను ఉంచి ఎవరికీ చెప్పకుండా నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్లిపోయారు. పిల్లలు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఎస్పీ కంట్రోల్ రూమ్, సంబంధిత డీఎస్పీలు, అన్ని పోలీస్ స్టేషన్లు, జీఆర్పీ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేశారు. చిన్నారుల ఫోటోలు, వివరాలు అన్ని యూనిట్లకు పంపించడంతో పాటు, మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా వారు నాయుడుపేట, గూడూరు మీదుగా నెల్లూరు వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. తక్షణ సమన్వయ చర్యలతో నెల్లూరు రైల్వే స్టేషన్‌లో నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న చిన్నారులను పోలీసులు సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకుని, అనంతరం క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ పిల్లలను గంటల వ్యవధిలోనే సురక్షితంగా గుర్తించి అప్పగించినందుకు చిన్నారుల తల్లిదండ్రులు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపీఎస్‌కి ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సీఐ మద్దయ్యాచారికి, ఎస్ఐ లోకేష్ మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సమాచారం ఇస్తూ, పిల్లలు ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో తల్లిదం డ్రులు తప్పనిసరిగా జాగ్రత వహించాలని చిన్నారుల కదలికలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కమ్మకొత్తూరుకు శ్మశాన సౌకర్యం కల్పించండి



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని కమ్మకొత్తూరు గ్రామానికి శ్మశాన సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు సోమవారం కేవీపీఎస్ నేతృత్వంలో ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీరికి మద్దతుగా వచ్చిన సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ కమ్మ కొత్తూరు గ్రామం ఏర్పడి సుమారు 150 ఏళ్ళయ్యిందన్నారు. అయితే ఇప్పటివరకు శ్మశాన స్థలం, దారి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో 200 కుటుంబాల వారు అంత్యక్రియల సందర్భంగా అంతిమ కష్టాలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద స్థలాన్ని సమీకరించి, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, బాలగురవయ్య, కృష్ణయ్య, టీ.గురవయ్య, గున్నయ్య, శివప్రసాద్, హరేరామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా కులాన్ని మాకు ఇప్పించండి... అడుక్కోమంటారా చదువుకోమంటారా..

## - బేడ బుడగ జంగాలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** మా కులాన్ని తిరిగి మాకు ఇప్పించండి..అంటూ బేడ బుడగజంగాలు తమ పిల్లలతో కలిసి సోమవారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బేడ బుడగజంగాలు పిల్లా పాపలతో కలిసి సోమవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌కు చేరుకున్నారు. మా పిల్లలు పాఠశాలలు కళాశాలలకు వెళుతుంటే మీ కులం ఏమిటని అడుగుతుంటే చెప్పలేని దుస్థితిలో గడుపుతున్నారని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా శాఖ అధ్యక్షుడు పేర్ల దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మా కులం మాకు ఇప్పించండి అడుక్కోమంటారా చదువుకోమంటారా అంటూ నినాదాలతో హోరెత్తించారు. గడియార స్తంభం సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసనలు ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయి. బేడ బుడగ జంగాలు 2008 వరకు ఎస్సీ కులంగా ఉంటూ కుల ధ్రువీకరణ పత్రాలు పొందారని, అనంతరం నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం సర్టిఫికెట్స్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సైతం నోచుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బేడ బుడగ జంగాలు ఎస్సీలుగా కొనసాగుతున్నారని,ఆంధ్రలో ఉన్న వారు వలసలుగా వచ్చి సంచార జీవనం సాగిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీల్లోని 59 కులాల్లో ఒకటిగా ఉన్న బేడ బుడగ జంగాలకు రాష్ట్రంలో ఎస్సీ హోదా తిరిగి పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మిగిలిన ఉప కులాలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బేడ బుడగ జంగాల సంప్రదాయ నృత్యాలతో డప్పులతో, తమ్మురగుమ్మటిలతో సంగీతం ఆలపిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముగ్గ నాగేశ్వరరావు, ముగ్గ వెంకటే శ్వరరావు, చెన్నూరి రమణ, ముగ్గ ఏసుదాసు, ముగ్గ శ్రీను, ఇంగువ పెద్దబ్బాయి. ప్రజాసంఘాల తరఫున మానవ హక్కుల వేదిక నాయకులు యేడిద రాజేష్, ముత్యాల శ్రీనివాసరావు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు బూసి జాన్ మోసే, పొలమూరు మోహన్ బాబు, డి టి ఎఫ్డబ్ల్యూ ఎఫ్ నాయకుడు చింతా శ్రీనివాస్, దళిత బహుజన మహిళ శక్తి నాయకురాలు కొంకి రాజామణి, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకుడు మెడబాల రాజ్ కుమార్, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# "సర్" ను సమర్థవంతంగా నిర్వహించాలి

## - తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గంలో జరుగుతున్న "సర్" సర్వే కార్యక్రమాలు సమర్థవంతంగా జరిగేలా పర్య వేక్షించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పలు పిలుపునిచ్చారు. సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన "సర్" కార్యక్రమంలో పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొని పరిశీలించారు. పలు వార్డుల్లో జరుగుతున్న సర్వే లను వారు పరిశీలించి గ్రామ పరిధిలోని పార్టీ నాయకులతో మాట్లాడారు. ఎలాంటి లోపాలు లేకుండా "సర్" సర్వేలు జరిగే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు దగ్గరుండి పరిశీలించాలన్నారు. ఈ సర్వే రానున్న ఎన్నికల్లో ఓటర్ జాబితాలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటున్నందున నాయకులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మళ్ల రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు "సర్" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, అమలు విధానం, పార్టీ శ్రేణుల బాధ్యతలు, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై కార్యకర్తలకు సమగ్రంగా వివరించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వారు సూచించారు.



# రైతు ముఖంలో సంతోషాన్ని నింపేది ఏరువాక పౌర్ణమి

## - భూమి పూజతో ఏరువాక పౌర్ణమి - పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్





**అమలాపురం, (రాజధాని వార్తలు):** గ్రామీణ వ్యవసాయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగిన ఏరువాక పౌర్ణమి తొలకరి వ్యవసాయ పనుల ప్రారంభానికి శుభసూచకంగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం రూరల్ మండల పరిధిలోని సమన సలో సోమవారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావులు ఏరువాక పౌర్ణమి భూమి పూజ సాంప్రదాయ బద్దంగా నిర్వహించి జిల్లా స్థాయిలో 2026-27 ఖరీఫ్ సీజన్ తొలకరి దుక్కి దున్ని ప్రారంబించారు. వర్షాకాలం ఆరంభంలో రైతులు భూమాతను పూజించి, పంటల సాగుకు శ్రీకారం చుట్టే సాంప్రదాయమే ఏరువాక పౌర్ణమని ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే ఏరు వాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో పెద్దలు, రైతులు కలిసి ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పశువుల పట్ల ప్రేమను, వ్యవసాయం పట్ల గౌరవాన్ని, ప్రకృతితో అనుబంధాన్ని చాటుకున్నారన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారం గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని స్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు వ్యవసాయ యాంత్రికరణ, సేంద్రీయ ఉత్పత్తిలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఏరువాక పౌర్ణమి పండుగ రైతు శ్రమకు గౌరవం ఇచ్చే సంప్రదాయబద్ధ పల్లె జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయదారిత ప్రాంతమని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని, సేంద్రియ ఉత్పత్తుల వల్ల రైతులకు వినియోగదారులకు మేలు చేకూరుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రియ ఎరువులను ప్రోత్సహిస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు ఆ దిశగా రైతాంగం ముందుకు సాగాలని ఆయన సూచించారు. తెలుగునాట తొలకరి జల్లుల సంతోషంతో రైతన్నలు సాగుకు శ్రీకారం చుట్టే పవిత్ర దినం ఏరువాక పౌర్ణమి అన్నారు. తొలకరి పలకరింపుతో అన్న దాతల గుండెల్లో ఆనందం మొదలవుతుందని ఖరీఫ్ సాగు కాలానికి నాంది పలుకుతూ వ్యవసాయ పనుల ప్రారంభానికి సంకేతంగా జరుపుకునే తరతరాల సాంప్రదాయ పండుగ ఏరువాక పౌర్ణమి అన్నారు. దేశానికి వెన్నెముకైనా రైతు నవ్వుతూ పొలం బాట పడితేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రతి గింజా బంగారమై, రైతాంగం మొత్తం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసి అందుబాటులో ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ ఎం వెంకట రామారావు, జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ, జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకర్, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంపాదకీయం

## 'జెన్ జీ కౌంటర్' - రోజుకో కొత్త టూల్.. అయోమయంలో నిరుద్యోగ యువత

ప్రస్తుతం ఐటీ, కార్పొరేట్ రంగాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మంత్రంతో హోరెత్తిపోతున్నాయి. "ఉద్యోగం రావాలంటే ఏఐ నైపుణ్యాలు ఉండాల్సిందే" అని కంపెనీలు చెప్తుండటంతో, జెన్ జీ యువత, నిరుద్యోగులు ఏఐ నేర్చుకోవడానికి ఎగబడుతున్నారు. అయితే, ఈ రేసులో దూకుతున్న అభ్యర్థులకు ఒక పెద్ద సమస్య ఎదురవుతోంది. అదే-అసలు ఏఐలో ఏం నేర్చు కోవాలి?

మార్కెట్లోకి రోజుకో కొత్త టూల్, సరికొత్త అప్‌డేట్ వస్తుండటంతో, విద్యార్థులు ఏ కోర్సు ఎంచుకోవాలో తెలియక తీవ్ర అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

అయోమయానికి ప్రధాన కారణాలు:

సిలబస్ పూర్తి కాలేదు.. అప్పుడే టూల్ మారిపోయింది: అభ్యర్థులు ఒక ఏఐ టూల్ లేదా మెషిన్ లెర్నింగ్ కాన్సెప్ట్ నేర్చుకుని ప్రాక్టీస్ పూర్తి చేసేలోపే, దానికంటే వంద రెట్లు వేగంగా పనిచేసే మరో కొత్త టూల్ మార్కెట్లోకి వచ్చేస్తోంది.

కోర్సుల వరద - గైడెన్స్ కరవు: ఇంటర్నెట్‌లో , ప్రైవేట్ శిక్షణా సంస్థల్లో వేలాది కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రాంప్ట్ ఇంజనీరింగ్ నేర్చుకోవాలా? పైథాన్ చదవాలా? ఎల్ఎల్ఎమ్ (లావీ) మోడల్స్ నేర్చుకోవాలా? లేక జనరేటివ్ ఏఐ ఆర్ట్ నేర్చుకోవాలా? అనే దానికి సరైన రోడ్‌మ్యాప్ ఎవరికీ స్పష్టంగా తెలియడం లేదు.

కంపెనీల అంచనాలు - వాస్తవాలు:

చాలా కంపెనీలు తమకు ఏఐ నైపుణ్యం ఉన్న అభ్యర్థులు కావాలని అడుగుతున్నాయి, కానీ వారికి ఏ నిర్దిష్ట నైపుణ్యాలు కావాలో స్పష్టమైన అర్హతలను నోటిఫికేషన్లలో పేర్కొనలేకపోతున్నాయి.

ఈ గందరగోళం నుండి బయటపడటం ఎలా?

ఏఐ విప్లవంలో ఉద్యోగం సాధించాలంటే కేవలం టూల్స్ వెనుక పరిగెత్తడం ఆపి, ఒక స్థిరమైన ప్రణాళికను అలవర్చుకోవాలి:

1. ప్రాథమికాంశాలపై పట్టు : టూల్స్ మారుతుంటాయి, కానీ వాటి వెనుక ఉండే బేసిక్స్ (డేటా అనలిటిక్స్, ప్రాథమిక కోడింగ్ లేదా లాజికల్ థింకింగ్) మారవు. కాబట్టి బేసిక్స్ బలంగా నేర్చుకోవాలి.

2. అప్లికేషన్ నాలెడ్జ్ :

ఏదో ఒక ఏఐ టూల్ పేరు నేర్చుకోవడం కంటే, ఆ టూల్‌ను ఉపయోగించి ఒక సమస్యను ఎలా పరిష్కరించవచ్చో ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలి.

3. నిరంతర అప్‌గ్రేడింగ్ : ఏఐ రంగంలో స్థిరత్వం ఉండదు. మనం నేర్చుకున్నది రేపు పాతదైపోవచ్చు అనే వాస్తవాన్ని అంగీకరిస్తూ, కొత్త టెక్నాలజీలను వేగంగా స్వీకరించేలా మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి. మార్కెట్లో వచ్చే ప్రతి కొత్త ట్రెండ్‌ను చూసి కంగారు పడటం వల్ల సమయం వృధా అవ్వడమే తప్ప ఉద్యోగం రాదు. 'జెన్ జీ' యువత గందరగోళాన్ని వీడి, ఒక క్రమబద్ధమైన రోడ్‌మ్యాప్‌ను ఎంచుకోవాలి. కంపెనీలు కూడా కేవలం భ్రమల వైపు కాకుండా, అభ్యర్థులలోని నిజమైన ప్రాబ్లం-సాల్వింగ్ నైపుణ్యాలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

## గ్రామోత్సవంగా ఊయల తాళ్ళ ఉత్సవం...భారీగా పాల్గొన్న భక్తులు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాస ఉత్సవాల ప్రారంభంలో భాగంగా గ్రామోత్సవం మాదిరిగా అమ్మవారి ఊయల తాళ్ళ ఉత్సవం సోమవారం సాయంత్రం అతి వైభవంగా నిర్వహించారు. జూలై 13వ తేదీ నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు 37 రోజుల పాటు జరిగే ఆషాడ మాస ఉత్సవాల ప్రారంభంలో భాగంగా ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణం కోటముందు ప్రాంతానికి చెందిన ప్రజలు, భక్తులు అమ్మవారి ప్రత్యేక గరగల నృత్యాలతో పాటు డబ్బులు తీన్మార్‌తో పట్టణ శివారులోని పొలాలకు వెళ్లి అమ్మవారి ఊయల ఏర్పాటుకు గాను తాడిచెట్టు లను నరికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంతో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రజక వర్గ ప్రజలు ఊయల తాళ్ళను నరికి సిద్ధం చేయగా, పూర్వం నుంచి వస్తున్న ఆలయ సాంప్రదాయాలను బట్టి పాత పెద్దాపురం కోట ముందు ప్రాంతానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన యువకులు ప్రజలు ఆ తాడి చెట్లను తాళ్లతో కట్టి కర్రల ఆధారంతో భుజాలపై మోసుకుంటూ ఆలయం వద్దకు చేర్చారు. అనంతరం ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఆ తాళ్ళను పాతి అమ్మవారి ఊయలను తయారు చేశారు. అనంతరం ఆలయ ఆసాదులు అమ్మవారి ప్రధాన కరగను ధరించి ఉయ్యాలపై ఊపగా ఉత్సవం ఆనందోత్సవాలతో జరిగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల పైబడి ఈ ఊయల తాళ్లను ఊరేగింపుగా ఆలయానికి తరలించగా అడుగడుగునా భక్తులు ఊయల తాళ్లకు పసుపు కుంకుమలు అద్ది, కొబ్బరికాయలు కొట్టి, హారతులిచ్చి పూజలు చేపట్టారు. ఆలయ అధికారి విజయలక్ష్మితో పాటు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో ఈ ఊయల తాళ్లను ఆలయానికి తరలించారు. అలాగే ఆలయ మండపంలో ప్రత్యేక రీతిని ఏర్పాటు చేసిన ఊయలలో మరిడమ్మ అమ్మవారి కాంశ్య విగ్రహాన్ని అలంకరించి ఉంచి ఊయల సేవ పూజలను ఆలయ పండితులు నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అమ్మవారి దర్శనాన్ని అందించి వారికి ప్రత్యేక ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, పట్టణ ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవాలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఈరోజు 27వ వార్డు పరిధిలోని శ్రీశ్రీ రామాలయం మరియు శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ ఆలయం నూతన చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీ ఎరుకమాంబా అమ్మవారి ఆలయం నూతన చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి మరియు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులను అభినందిస్తూ, దేవాలయ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కూటమి నాయకులు, బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరంలో సందడిగా "హ్యాపీ సండే" కార్యక్రమాలు

### - హ్యాపీ సండే కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న కాలనీవాసులు, నివాసిత సంక్షేమ సంఘాలు, సీనియర్ సిటిజెన్లు, యువతీ యువకులు, చిన్నారులు, నగర ప్రజలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగరంలో అన్ని జోన్ల పరిధిలో సందడిగా "హ్యాపీ సండే" కార్యక్రమాలు ఆదివారం అద్భుతంగా నిర్వహించడమైనదని, హ్యాపీ సండే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, విద్యార్థినీ విద్యార్థులు ,సీనియర్ సిటిజనులు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఆర్పీలు పాల్గొని హ్యాపీ సండే కార్యక్రమాన్ని జయప్రదం చేశారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత మరియు కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ఉదయం 6:00 గంటల నుండి 9:00 గంటల వరకు పార్కులు, ఓపెన్ స్పేసులు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలు, క్రీడా ప్రాంగణాలు ,బహిరంగ ప్రదేశాలు వంటి ప్రదేశాలలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని ఆరోగ్య పరిరక్షణ, క్రీడలు, యోగా, పాటలు, ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక మరియు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహభరిత వాతావరణం కల్పించామన్నారు. హ్యాపీ సండే జోన్ వారీ కార్యక్రమాల వివరాలు:

భీమిలి జోన్-4వ వార్డు చేపలు ఉప్పాడ లో యోగ కార్యక్రమాలు. మధురవాడ జోన్ - 7వ వార్డులో స్వతంత్ర నగర్ పార్క్‌లో 100 మందితో ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు, ఈస్ట్ జోన్ 15వ వార్డు జే ఆర్ నగర్‌లో చిన్నారులకు కరాటే శిక్షణ కార్యక్రమాలు, నార్త్ జోన్-49వ వార్డు వైభవ్



పార్కులో చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు అవగాహన కార్యక్రమాలు. వెస్ట్ జోన్-52 వార్డు ఉడా లేఔట్ వాకర్స్ పార్కులో 50 మంది వాకర్స్ అసోసియేషన్, పతంజలి యోగ బృందంతో యోగ, చిన్నారులకు బ్యాడ్మింటన్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు. పెందుర్తి జోన్ 96వ వార్డు వేపగుంటలో 50 మంది స్వయం సహాయక సంఘ సభ్యులతో యోగా కార్యక్రమాలు. గాజువాక జోన్-73వ వార్డు కొత్త కర్ణ వాని పాలెం 30 మంది ఎస్ హెచ్ జి మహిళలు, స్థానికులతో యోగా కార్యక్రమాలు.అగనంపూడి జోన్- 85 వార్డులో 40 మంది స్థానికులకు అవగాహన, చిన్నారులతో క్రీడలు కార్యక్రమాలు.అనకాపల్లి జోన్ వార్డు 84 రింగ్ రోడ్ కరాటే స్కూల్లో 25 చిన్నారులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యులైన అందరికి కమిషనర్ అభినందనలు తెలుపుతూ తదుపరి జరుగబోయే "హ్యాపీ సండే" కార్యక్రమాలలో మరింత మంది పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ప్రజా దర్బార్‌కి 6 అర్జీలు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కి ఆరు వినతులు వచ్చాయి. సోమవారం జరిగిన ప్రజా దర్బార్‌లో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ పాల్గొన్నారు. అర్జీదారులు వచ్చి వారి సమస్యలను విన్నవించారు. చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్‌భరత్ వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి వినతుల పరిష్కారానికి గడువులోగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ వేదికగా వచ్చే వినతులను నిశితంగా పరిశీలించి, పరిష్కరించేలా చొరవ చూపాలని ఆదేశించారు. అనంతరం ప్రజా దర్బార్ వినతులపై సమీక్షించారు. ప్రజా దర్బార్‌కి మొత్తం 6 వినతులు రాగా వాటిలో ప్లానింగ్ - 2 ఇంజనీరింగ్- 1, రెవెన్యూ- 2, పరిపాలన విభాగం-1 చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ఓ ఎస్ డి కృష్ణ నాయక్, కార్యదర్శి మురళీ కృష్ణ, ముఖ్య ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి దివ్య లత, ముఖ్య గణాంక అధికారి హరిప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాన్వెంట్లపై చర్యలు కోరుతూ అంగన్వాడీలు ధర్నా




**సామర్లకోట/పెద్దాపురం, (రాజధాని వార్తలు):** అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రీ ప్రైమరి పాఠశాలను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సామర్లకోట, పెద్దాపురం మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. సామర్లకోట పెద్దాపురం మండల విద్యాశాఖ కార్యాలయాల వద్ద ఈ ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టీవీఎల్ పద్మ, ఎస్తేర్ రాణి, టి నాగమణిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలో నర్సరీ తరగతులు నడుపుతున్నారని, వీటికి అనుమతులు ఎక్కడ లేవన్నారు. 3 సంవత్సరాలు దాటకుండా పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహన్ని నాశనం చేస్తున్నారన్నారు. తక్షణమే అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాల్లను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు దాడి బేబీ, సీఐటీయూ కార్యదర్శి క్రాంతి కుమార్, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, స్నేహలత, లక్ష్మి, విజయ, తులసి, చంటి, ఫాతిమా, నూకరత్నం, హరీష, భాను, భవానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డివైఈవో ప్రభాకర శర్మకు వినతిపత్రం అందజేశారు.

## తల్లి జ్ఞాపకార్థం గ్రామానికి ఆరు సిమెంట్ బల్లలు విరాళం



**కరప, (రాజధాని వార్తలు):** తల్లి జ్ఞాపకార్థం గ్రామ ప్రజల సౌకర్యార్థం ఆరు సిమెంట్ బల్లలు విరాళంగా అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. కరప గ్రామానికి చెందిన, ప్రస్తుతం కాజులూరు ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చింతా నారాయణ మూర్తి. తన మాతృమూర్తి చింతా చంద్రావతి స్మారకార్థం తండ్రి చింతా సత్యనారాయణతో కలిసి సుమారు రూ. 20 వేల వ్యయంతో గ్రామంలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న బస్ స్టాప్‌తో పాటు పల్లపు వీధి రామాలయం, సీతమ్మ పోటు రామాలయం వద్ద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు ఆరు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. చింతా నారాయణమూర్తిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి చెందిన ఉద్యోగులు, ప్రవాసులు కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాయుడు జగన్నాథం, మాజీ సర్పంచ్ వాసంశెట్టి రామారావు, రెడ్డి వీరభద్రరావు, చోడపునీడి రాంబాబు, కాకి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మేడపాడులో భక్తాంజనేయ విగ్రహ ప్రతిష్ట పూజలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం జి. మేడపాడు గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో నూతన శిలా విగ్రహ పునః ప్రతిష్ఠ, యజ్ఞా మహోత్సవము, అన్నదాన కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్ట పూజల్లో పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుణం చంద్రమౌళిలు ముఖ్య అతిధులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా అతిధుల చేతుల మీదుగా స్వామివారి విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన పూజలు అనంతరం భక్తులకు భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఇంకా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ, పాలకుర్తి బ్రహ్మాజీ చౌదరి, పాలకుర్తి రవిబాబు, గోలి కృష్ణమూర్తి, నున్న సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి సూర్య..కాకపుట్టించిన అభిమాని ప్రసంగం!



తమిళ రాజకీయాల్లో సినీ నటుల అరంగేట్రం పాత విషయమే అయినా? దళపతి విజయ్ రాజకీయాల్లోకి అడుగు పెట్టడం...పోటీ చేసిన తొలిసారే ముఖ్యమంత్రి అవ్వడం అన్నది అతి పెద్ద చరిత్రే. ప్రస్తుతం ముఖ్యంత్రిగా అతడి పనితీరుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అభ్యుదయ భావజాలతో గొప్ప పరిపాలన అందిస్తున్నారనేది మేథా వర్గం అభిప్రాయం. ఐదేళ్ల పాలన ఇదే రకంగా కొనసాగితే విజయ్ స్పీడ్ ను ఇప్పట్లో ఎవరూ ఆపలేరు అన్నది అంతే వాస్తవంగా తెరపైకి వస్తోంది. ఇండస్ట్రీ నుంచి విజయ్ కు పూర్తి స్థాయిలో మద్దతు ఉంది. విజయ్ తరం హీరోలంతా అతడికి ఎంతగానో మద్దతిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సూర్య రాజకీయాల్లోకి రాబోతున్నారా? అనే చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇటీవల ఓ అభిమాని చేసిన వ్యాఖ్యలు ఈ ప్రచారానికి ఆజ్యం పోసాయి. దీనిపై సూర్య అభిమాన సంఘం అప్రమత్తమై అధికారికంగా స్పందించాల్సి వచ్చింది. రాజకీయాల్లోకి సూర్య ప్రవేశంపై ఊహాగానాలు మొదలవ్వడానికి ప్రధాన కారణం ఆర్. వీరమణి అనే అభిమాని చేసిన ప్రసంగం. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాలం నిర్ణయిస్తే, దేవుడు నిర్ణయిస్తే, ఒక వ్యక్తిని ప్రజా నాయకుడిగా మారకుండా ఎవరూ ఆపలేరు అని సూర్య గురించి వ్యాఖ్యానించారు. ఈ మాటలు సూర్య రాజకీయాల్లోకి రావడానికి సిద్ధపడుతున్నారనే సంకేతంగా నెటిజన్లు భావించడంతో గందరగోళం ఏర్పడింది. ఈ ప్రచారంపై స్పందించిన ఆల్ ఇండియా సూర్య ఫ్యాన్స్ క్లబ్ వీరమణి వ్యాఖ్యలు వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమేనని స్పష్టం చేసింది. వీరమణి వ్యాఖ్యలను చేసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తోన్న తీరును క్లబ్ తప్పుబట్టింది. వీరమణి గత మూడేళ్లుగా తమ క్లబ్ పరిపాలనా విభాగంలో లేరని ఆయన మాటలకు సంస్థతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. సూర్యకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం ఏమాత్రం లేదని క్లబ్ స్పష్టం చేసింది. అగరం ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక సేవ కార్యక్రమాలతోనే సూర్య ప్రజలకు సేవ చేస్తున్నారని ఆ పనులే ఆయనకు పూర్తి సంతృప్తిని ఇస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో విజయ్ రాజకీయ ప్రయాణం గురించి మళ్లీ చర్చకొచ్చింది. ఫ్యాన్ క్లబ్‌లు కేవలం సినిమా ప్రమోషన్లకే కాకుండా ప్రజల కోసం పనిచేసే సంస్థలుగా ఎలా మారతాయో? వివరించారు. చాలా ఏళ్ల క్రితమే విజయ్ అభిమాన సంఘం అనేక సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలోనే విజయ్ లాగే సూర్య కూడా ఫ్యాన్ క్లబ్‌ను రాజకీయాలకు వాడుకుంటారా? అన్న సందేహం చాలామందిలో కలిగింది. దీనిపై సూర్య అభిమాన సంఘం మాత్రం సరైన స్పష్టతనివ్వలేదు. ప్రస్తుతం సూర్య వెంకీ అట్లూరి దర్శకత్వంలో విశ్వనాథ్ అండ్ సన్స్‌లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సూర్య కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చల్లో బిజీగానూ ఉన్నారు.

# బంగారం తర్వాత సామ్ 'ట్రలాలా' ప్లాన్ ఏంటి?



ఒక సినిమా విజయం సాధిస్తే తర్వాత హీరో లేదా డైరెక్టర్ నెక్ట్స్ ప్రాజెక్టుపై ఆసక్తి పెరగడం సహజం. కానీ మా ఇంటి బంగారం బ్లాక్ బస్టర్ తర్వాత ఇప్పుడు అందరి దృష్టి సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పై పడింది. ఆ బ్యానర్ నుంచి ఇకపై ఎలాంటి సినిమాలు రాబోతున్నాయి? కొత్త దర్శకులకు అవకాశాలిస్తారా? లేక మా ఇంటి బంగారం సీక్వెల్ పైనే దృష్టి పెడతారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. సమంత ప్రముఖ నిర్మాతలు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వురులతో కలిసి ట్రలాలా మూవింగ్ పిక్చర్స్‌ను స్టార్ట్ చేశారు. కొత్త తరహా కథలు ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతో ఆ నిర్మాణ సంస్థను ప్రారంభించారు. తక్కువ సమయంలోనే ఆ బ్యానర్ తనదైన గుర్తింపు తెచ్చుకోవడం విశేషం. ఆ సంస్థ నుంచి వచ్చిన తొలి చిత్రం శుభం. 2025లో విడుదలైన సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన సినిమాలో సమంత క్యామియో రోల్‌లో కనిపించారు. నిర్మాతగా మాత్రమే వ్యవహరించి కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించారు. ఆ తర్వాత వచ్చిన మా ఇంటి బంగారం మాత్రం ట్రలాలా మూవింగ్ పిక్చర్స్‌కు పెద్ద విజయాన్ని అందించింది. సమంత లీడ్ రోల్‌లో నటించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించిన ఆ చిత్రం జూన్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. బీవీ నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమాలో గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమి కీలక పాత్రల్లో నటించారు. ట్రెడిషనల్ ఫ్యామిలీలో జీవించే ఓ గృహిణి తన గతం నుంచి వచ్చిన ప్రమాదం నుంచి కుటుంబాన్ని ఎలా కాపాడుకుందనే కథతో రూపొందినఆ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తోంది. విడుదలైన పది రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ. 78.71 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆ విజయంతో ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై అంచనాలు మరింత పెరిగాయి. ఆ సినిమా సక్సెస్ మీట్‌లో నిర్మాత రాజ్ నిడిమోరు మరో కీలక ప్రకటన చేశారు. మా ఇంటి బంగారం మూవీకి సీక్వెల్ తప్పకుండా ఉంటుందని చెప్పారు. అయితే రెండో భాగం వెంటనే రాదని, దాదాపు రెండేళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం ఆ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే సీక్వెల్‌కు ఇంకా సమయం ఉండటంతో ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ నెక్ట్స్ ప్లాన్‌పై ఆసక్తి నెలకొంది. సమంత, రాజ్ నిడిమోరు కలిసి పలువురు యువ దర్శకులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. రాబోయే నెలల్లో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అధికారిక ప్రకటనలు వెలువడే అవకాశముందట. వినూత్నమైన కథలకు ప్రాధాన్యం ఇవ్వడం, కొత్త టాలెంట్ ప్రోత్సహించడం, భిన్నమైన కథాంశాలతో సినిమాలను నిర్మించడం లక్ష్యంగా ట్రలాలా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఫ్యూచర్‌లో ఆ బ్యానర్ నుంచి ఎలాంటి ప్రకటనలు వస్తాయో వేచి చూడాలి.

# సింపుల్ పింక్, రాయల్ స్టైల్... కాజల్ లుక్‌కు ఫ్యాన్స్ ఫిదా!



టాలీవుడ్ అందాల చందమామ కాజల్ అగర్వాల్ ఎవర్ గ్రీన్ బ్యూటీ అని మరోసారి నిరూపించుకున్నారు. పెళ్లయి, ఒక బాబు పుట్టినా కూడా ఆమె గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ఆమె షేర్ చేసిన ఒక ఫొటో షూట్ ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది. ఎంతో ప్రశాంతం గా, రాయల్ లుక్‌లో కనిపిస్తూ తనసహజ సిద్ధమైన అందంతో అభిమానులను కట్టి పడేశారు. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ అదే జోష్ చూపిస్తూ, లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్స్‌తో కుర్రకారు గుండెల్లో మళ్లీ గుబులు రేపుతున్నారు. పింక్ కలర్ డ్రెస్‌లో చందమామ మెరుపులు: ఈ లేటెస్ట్ ఫొటో షూట్‌లో కాజల్ అగర్వాల్ లైట్ పింక్ కలర్ ప్లీటెడ్ పెప్లమ్ టాప్, దానికి మ్యాచింగ్ మ్యాక్సీ స్కర్ట్ వేసుకున్నారు. 'ప్లీట్స్ బై అరుణి', 'వైరల్ మంత్ర' బ్రాండ్స్ డిజైన్ చేసిన ఈ వెస్టన్ కమ్ ట్రెడిషనల్ డ్రెస్ కాజల్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయ్యింది. ఇక ఆమె చిరునవ్వు, ఆ డ్రెస్ కలర్ కాంబినేషన్ చూసి ఫ్యాన్స్ లవ్ ఎమోజీలతో సోషల్ మీడియాను ముంచెత్తుతున్నారు. మేకప్, స్టైలింగ్ నెక్ట్స్ లెవెల్: సెలబ్రిటీ స్టైలిస్ట్ అర్చా మెహతా ఈ లుక్‌ని ఎంతో అద్భుతంగా ప్లాన్ చేశారు. జుట్టుకు చిన్న చిన్న పూల యాక్సెసరీస్ పెట్టి, చాలా సింపుల్ జ్యువెలరీతో కాజల్‌ని అలంకరించారు. ఇక విశాల్ చరణ్ లైట్ అండ్ ఫ్రెష్ మేకప్ చేయగా, శివాని హెయిర్ స్టైల్ అదరగొట్టారు. ఫొటోగ్రాఫర్ కునాల్ రాథోడ్ తన కెమెరాతో కాజల్ అందాలను ఎంతో అందంగా బంధించారు. దాదాపు 15 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా కొనసాగుతున్న కాజల్, 'మగధీర' సినిమాతో టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. ఇక పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చినా, ఇప్పుడు మళ్లీ వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఆమె క్రేజ్ మరియు గ్లామర్ ఇప్పటికీ అస్సలు తగ్గలేదు. ప్రస్తుతం కాజల్ చేతిలో క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో ఒకటి పాన్ ఇండియా మూవీ 'ది ఇండియా స్టోరీ'. సామాజిక ఇతివృత్తంతో వస్తున్న ఈ సినిమా వచ్చే నెల జూలై 24న రిలీజ్ కానుంది. ఇక దీంతో పాటు నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న 'ఎన్‌బికె111' సినిమాలో కూడా కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇక ఇవే కాక నితీష్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక 'రామాయణం' చిత్రంలో మండోదరి పాత్రలో నటిస్తున్నారు. సినిమాల ప్రమోషన్లలో భాగంగా కాజల్ అగర్వాల్ చేస్తున్న ఈ ఫొటో షూట్లు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఎంతమంది కొత్త హీరోయిన్లు వచ్చినా 'చందమామ' స్టైలే వేరు అని ఈ పింక్ లుక్‌తో ఆమె మరోసారి ప్రూవ్ చేశారు. రాబోయే సినిమాలతో కాజల్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేయబోతుందో చూడాలి.

# సీనియర్ బ్యూటీ సోషల్ మీడియా సంపాదన అవాక్కు!






మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా గ్లామర్, క్రేజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. గ్లామర్ పరిశ్రమలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటినా.. నేటికీ అదే బ్యూటీ, అదే ఎనర్జీతో కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతోంది

ఈ సీనియర్ భామ. 2004లో చాంద్ కా రోషన్ చెహ్రా అనే హిందీ సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన తమన్నా.. ఆ తర్వాత 2005లో మంచు మనోజ్ సరసన శ్రీ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. అలా మొదలైన ఈ మిల్కీ బ్యూటీ ప్రస్థానం 22 ఏళ్లుగా నటనా కెరీర్ పరంగా దిగ్విజయంగా కొనసాగుతోంది. సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియా వేదికగాను తమన్నా సంపాదన, క్రేజ్ మామూలుగా లేదు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రమ్‌లో తమన్నాకు ఏకంగా 2.8 కోట్ల (28 మిలియన్లు) మంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ రేంజ్ ఫాలోయింగ్‌తో సోషల్ మీడియాలో అత్యధిక ఆదరణ కలిగిన టాలీవుడ్ - బాలీవుడ్ స్టార్స్‌లో ఒకరిగా దూసుకుపోతోంది. తమన్నా షేర్ చేసే ప్రతి పోస్ట్ క్షణాల్లో వైరల్ అవుతూ మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబడుతోంది. కేవలం ఫోటోలు, వీడియోలకే పరిమితం కాకుండా ఈ ఇన్‌స్టాగ్రమ్ క్రేజ్‌ను తమన్నా భారీగా క్యాష్ చేసుకుంటోంది. బ్రాండ్ ప్రమోషన్ల ద్వారా ఈ బ్యూటీ సంపాదిస్తున్న అంకెలు చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. ఇన్‌స్టాగ్రమ్‌లో చేసే ఒక్కో ప్రమోషనల్ పోస్ట్ లేదా ఎండార్స్‌మెంట్‌కు తమన్నా సగటున రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు భారీగా చార్జ్ చేస్తోంది. మిల్కీ బ్యూటీకి ఉన్న యూత్ ఫాలోయింగ్ - గ్లామర్, డ్యాన్సింగ్ స్కిల్ కారణంగా బ్రాండ్లు తమ సేల్స్ పెంచుకోవడానికి తమన్నాతో ప్రమోషన్లు చేయించడానికి క్యూ కడుతున్నాయి.

# నమో శత యాత్ర పుస్తకావిష్కరణ



**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురు ప్రసాద్ రాసిన నమో శత యాత్ర పుస్తకాన్ని గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. భారత ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా 2014 జూన్ 15వ తేదీన పర్యటించిన భూటాన్ పర్యటన మొదలుకొని 2026 జూన్ నెలలో స్లో వేకియా పర్యటన వరకు చేసిన 100 విదేశీ పర్యటనలపై శత దిశలా మోడీ అనే ట్యాగ్ లైన్ తో నమో శత యాత్ర అనే పేరుతో రాసిన పుస్తకాన్ని అశోక్ గజపతిరాజు తన కార్యాలయంలో ఈరోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూసపాటి రాజేష్ వర్మ, బొద్దల నరసింగరావు, పెనుమత్స రాంబాబు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు గిరిజా ప్రసన్న, రచయిత గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ వినతులపై శాఖాధికారులు రోజూ సమీక్షించాలి

## - సర్ దరఖాస్తుల డిజిటలైజేషన్ వేగంగా చేయాలి - పి.జి.ఆర్.ఎస్ సమీక్షలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆయా శాఖలకు అందిన పి.జి.ఆర్.ఎస్ వినతులు ఏ విధంగా పరిష్కారం అవుతున్నాయో ప్రతి రోజు, ప్రతి వినతిపై శాఖాధికారులు సమీక్ష చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్జీ దారునికి ఫోన్ కాల్ వెళ్ళాలని, అదేవిధంగా నాణ్యమైన, ఖచ్చితమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పి.జి.ఆర్.ఎస్ వినతుల పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎండార్స్మెంట్ ఇచ్చిన వాటిలో సానుకూలంగా ఇచ్చినవి ఎన్ని, ప్రతికూలంగా ఇచ్చిన సమాధానాలెన్ని అనే విషయాలను సమీక్షించాలని అన్నారు. పి.జి.ఆర్.ఎస్ వినతులను బాధ్యతగా భావించాలని తెలిపారు. ప్రజా సానుకూల అభిప్రాయంలో జిల్లా రాంక్ తగ్గకుండా చూడాలని, ఆ వారంలో ఇచ్చిన కార్యక్రమాలపై ముందుగా ప్రజలకు వివరించాలని, వారు సానుకూలంగా స్పందిస్తేనే మన రాంక్ పెరుగుతుందని తెలిపారు. మనం అందిస్తున్న సేవలు సక్రమంగా ఉండి వారు సంతృప్తి చెందితే మనం చెప్పకుండానే సానుకూలత పెరుగుతుందని పేర్కొన్నారు. అక్షరాంధ్ర క్రింద జిల్లాలో లక్ష్యం చేసుకున్న 1 లక్షా 30 వేల మందిని అక్షరాలుగా తీర్చి దిద్దడానికి డ్వామా, మెప్మా, డి.ఆర్.డి.ఏ శాఖలు వారి ప్రణాళికలను సిద్ధం చేయాలనీ తెలిపారు. జిల్లా అధికారులు వారికీ నిర్దేశించిన విధంగా సచివాలయాలను తనిఖీ నిర్వహించి, వారి రిమార్కులను పంపాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్ క్రింద అందిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలనీ రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. వచ్చే 15 రోజుల గడువులో ఇంకా 80 శాతం వరకు పూర్తి చేయాల్సి ఉందని వేగంగా చేయాలని తెలిపారు. డైలీ లక్ష్యాలను సాదించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, డి.ఆర్.ఓ సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం.. ఆరుగురు ఉద్యోగుల సస్పెన్షన్

## - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఎన్నికల విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం మరియు ఉద్దేశపూర్వకంగా విధులను విస్మరించడం వంటి చర్యలకు పాల్పడిన ఆరుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగుల వివరాలు:

1. భారతి కర్ణాయిన్, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, పోలింగ్ స్టేషన్ నెం.138, లచ్చయ్యపేట సచివాలయం, రాజాం మండలం. 2. సవిరిగాన శివకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, పోలింగ్ స్టేషన్ నెం.239, హోంజరం గ్రామం, సంతకవిటి మండలం. 3. పి.విజయ, మహిళా సంరక్షణ కార్యదర్శి, పోలింగ్ స్టేషన్ నెం.75, చుక్కవలస గ్రామం, గరివిడి మండలం. 4. వి.ఎస్.ఎస్. ప్రకాశ్ రావు, పంచాయతీ కార్యదర్శి, పోలింగ్ స్టేషన్ నెం.90, దబ్బిరాజుపేట గ్రామం, వేపాడ మండలం. 5. కె.గంగాధర్, పంచాయతీ కార్యదర్శి, పోలింగ్ స్టేషన్ నెం.114, చిన్నగుడిపాల గ్రామం, వేపాడ మండలం. 6. కె.జి.ఎల్. మాధురి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, పోలింగ్ స్టేషన్ నెం.251, జద్దేటివలస సచివాలయం, జామి మండలం. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలపై కమిషనర్‌కు వినతి



**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగరంలోని 32వ వార్డులోని కోటకొమ్మల వీధిలో గంజాయి ముఠాల ఆగడాలు పెరగడం, ప్రజల్లో భయాందోళనలు నెలకొనడం, అలాగే పాతబడిన వీధి విద్యుత్ దీపాల వల్ల రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, 32వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి సురేష్ వార్డు నాయకులతో కలిసి తిరుపతి మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే నూతన వీధి దీపాలు ఏర్పాటు చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదం హరి దశరథ, బాబు, సునీతా, పునీత, చరణ్ రెడ్డి, శశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగున పడిన మాణిక్యం బెహరా వెంకట సుబ్బారావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సాగర తీర నగరం విశాఖ పట్నం మరో అద్భుతమైన సాహిత్య కార్యక్రమానికి వేది కైంది. ప్రముఖ రచయిత, సామాజిక స్పృహ కలిగిన సాహితీవేత్త కీర్తిశేషులు బెహరా వెంకట సుబ్బారావు సర్వసభ్య రచనలతో కూడిన బృహత్ సంకలనం "మధ్యతరగతి మందహాసం" ద్వితీయ ముద్రణ ఆవిష్కరణ సభ నగరంలోని పౌర గ్రంథాలయంలో 'విశాఖ రసజ్ఞ వేదిక' ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభలో పుస్తకావిష్కరణతో పాటు, "బెహరా వెంకట సుబ్బారావు జాతీయ స్మారక కథల పోటీ – 2026" విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కూడా కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఉప కులపతి చార్య వి. బాల మోహన దాసు మాట్లాడుతూ "తెలుగు సాహితీ ప్రక్రియలో 'కథ'కు ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానం ఉంది. సమాజంలోని లోటుపాట్లను సూటిగా ప్రశ్నించడానికి కథను మించిన ఆయుధం లేదు. అటువంటి కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అరుదైన కవులలో బెహరా వెంకట సుబ్బారావు చిరస్మరణీయులు. ఆయన కథల్లోని ఇతివృత్తాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయి అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన విశాఖ రసజ్ఞ వేదిక స్థాపకులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండికోట రఘు రామారావు మాట్లాడుతూ "రాచకొండ విశ్వనాథ శాస్త్రి , కాళీపట్నం రామారావు వంటి ఉద్దండులు పుట్టిన ఉత్తరాంధ్ర గడ్డపై జన్మించిన బెహరా వెంకట సుబ్బారావు రచయితగా ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకోవడం మామూలు విషయం కాదు. అయితే, ఆయన తెలుగు సాహిత్యంలో ఒక మరుగున పడిన మాణిక్యం," అని ఆయన అభివర్ణించారు. ప్రముఖ విమర్శకులు రాంభట్ల నృసింహ శర్మ సభలో పుస్తకంపై చేసిన సమీక్షలో మాట్లాడుతూ "సుబ్బారావు కథల్లో కథా స్వరూప స్వభావాలు క్షుణ్ణంగా కనిపిస్తాయి. ఒక కథను ప్రారంభించే విధానం, పాత్రల చిత్రణ, ముగింపు... ఇలా ప్రతీ దశలోనూ ఒక స్పష్టమైన శిల్పం కనిపిస్తుంది. సరళమైన శైలి, పదునైన శిల్పం రెండింటి కలబోతతో ఆయన అద్భుతమైన రచనలు చేశారు. పాఠకుడిని మొదటి వాక్యం నుంచే కట్టిపడేసి, ముగింపు నాటికి ఒక ఆలోచన రేకెత్తించేలా చేయడంలో ఆయన సిద్ధహస్తులు," అని ఆయన విశ్లేషించారు. కలిగొట్ల సన్యాసిరాజు, బెహరా వెంకట సుబ్బారావుని, వారి సాహిత్యాన్ని సభ్యులకు పరిచయం చేశారు. పుస్తక సంపాదకులు సుబ్బారావు కుమారుడు బెహరా సత్యనారాయణ మూర్తి స్పందిస్తూ తన తండ్రి కథలు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సామాజిక చైతన్యానికి దోహదపడ్డాయని, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలలో ఉన్న నిజాయితీని నైతిక విలువలను వీరి కథలు ప్రతిబింబించాయని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు అయిన వరకట్నం, అవినీతి, అధిక సంతానం మద్యపానం వంటి విషయాలపై వీరు తమ రచనలు కొనసాగించారని చెప్పారు.

# జడ్పిటిసిగా అందరి మన్ననలతో పాలన సాగించిన యామిని రెడ్డి

## - వైసీపీ నాయకుల సమక్షంలో ఘనంగా యామిని రెడ్డి జన్మదిన వేడుకలు



**గూడూరు, (రాజధాని వార్తలు):** రాజకీయ అనుభవం లేకుండా విద్యావంతురాలు గృహిణిగా ఉన్న ఊటుకూరు యామిని రెడ్డి తన భర్త వైయస్ జగన్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి చొరవతో రాజకీయాల్లో ప్రవేశించి గూడూరు జడ్పిటిసిగా గెలుపొందిన యామిని రెడ్డి అందరి నాయకుల పాలన సాగించారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మేరీగ మురళీధర్ కొనియాడారు. గూడూరు జడ్పిటిసిగా పదవీకాలం మూడు నెలల్లో పూర్తి కానున్న సందర్భంలో ఎంపీటీసీలకు సర్పంచులకు, నాయకులకు, ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం, అదేవిధంగా యామిని రెడ్డి జన్మదిన వేడుకలను గూడూరులోని వనజాకృష్ణ కళ్యాణ మండపంలో వైసీపీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీతో పాటు సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు చేవూరు. విజయ మోహన్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణారెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ కుమార్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నాశిన నాగులు, మహిళా నేతలు తదితరులు పాల్గొని మాట్లాడుతూ గూడూరు జడ్పిటిసిగా వైసీపీ నుండి ఎన్నికైన రెండు సంవత్సరాలకే వైసీపీ ప్రభుత్వం మారినా కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా అభివృద్ధి, సంక్షేమం అనే లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తూ ముందుకు వెళ్లారని అతని ఆడారు. జిల్లాలోని అందరి నాయకు మన్ననలతో జడ్పిటిసిగా తన వంతు కృషి చేసిందని తెలిపారు. మరో మూడు నెలల్లో పదవి ముగుస్తుందని, తరువాత కూడా ప్రజల్లో ఉండే ఆధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు, ప్రజా సంక్షేమానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు సమక్షంలో యామిని రెడ్డి, మహేంద్ర రెడ్డిలు జన్మదిన భారీ కేకు కట్ చేశాడు. అనంతరం నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు సర్పంచ్‌లు యామినిరెడ్డితో పాటు వైఎస్సార్‌సిపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డిలను సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగిశెట్టి శారద, మాజీ కౌన్సిలర్ జమల్ల సుకన్య, మాజీ సర్పంచ్‌లు వెంకటమ్మ, శీనయ్య, రాజేష్, గోపాల్, నన్ను రాజశేఖర్, సుబ్బానాయుడు, పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టెక్నికల్ అసిస్టెంట్ గంటా రామకృష్ణకు డ్వామా పిడి రామచంద్రరావు సత్కారం



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గంటా రామకృష్ణకి డ్వామా పిడి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో ప్రత్యేకంగా సత్కరించారు. ఇటీవల జరిగిన 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్తాయి యోగా పోటీలలో మన్యం జిల్లా నుండి పాల్గొని రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన విభాగంలో ప్రథమ స్థానం యోగా స్లోగన్ విభాగంలో ద్వితీయస్థానం సాధించి మన్యం జిల్లాకి గుర్తింపు తీసుకు వచ్చినందుకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం నుండి దళితరత్న అవార్డును, ఒక కవిగా, రచయితగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా ఎన్టీఆర్ సేవారత్న అవార్డును, అంబేద్కర్ జీవన సాఫల్య అవార్డును, ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభల లో నర్సిపురం గ్రామానికి సాహిత్యంలో పేరు వచ్చేలా ఘన సత్కారం పొందాడు. వచ్చిన అవార్డులు అన్ని ఆసక్తిగా పరిశీలించిన పిడి మన డిపార్ట్మెంట్‌లో ఇన్ని రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా కవిగా విశేష ప్రతిభ కనబరిచి మన్యం జిల్లాకు, డ్వామాకి పేరు తీసుకు వచ్చినందుకు చాలా గర్వకారణంగా ఉంది. ఇలాంటి వ్యక్తి ఉపాధి హామీ పథకంలో పనిచేయడం వివిజిరామ్‌కి ఒక ప్రత్యేక గుర్తింపు గౌరవంగా ప్రశంసించడం జరిగింది. ఇలాంటి ఎన్నో అవార్డులు సాధించి మంచి గుర్తింపు తీసుకువచ్చేలా నా ప్రోత్సాహం ఉంటుందని ప్రత్యేక ప్రశంసలు అందించారు. అవార్డు గ్రహీత గంటా రామకృష్ణ మాట్లాడుతూ పి.డి ఇచ్చే ప్రోత్సాహం మరువలేనిది అని అలాగే జాతీయ స్థాయిలో మన్యం జిల్లాకి ఉపాధి హామీలో గుర్తింపు తెచ్చి ప్రగతి పథంలో నడిపించేందుకు నిరంతరం కష్టపడే పిడి ఉద్యోగుల్లో చెరగని ముద్రవేసి "పనితోనే ప్రగతి.. ప్రగతి తోనే గౌరవం, గుర్తింపు అంటూ అందరితో శక్తివంతంగా పనిచేయించుకోవడంలో ముందుంటారు. అలాంటి పిడి చేతుల మీదుగా సత్కారం పొందడం ఒక ఉద్యోగిగా చాలా సంతోషంగా అనిపించింది. పని విషయంలో మరింత బాధ్యత పెంచింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి జెఈ దాసరి తేజ, ఏపీవో కృష్ణారావు, జె.ఈలు డీ.శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్మర మాన్యం భూమి కబ్జాపై 8న నిరసన



**నెల్లూరు టౌన్, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఒక సామాజిక వర్గం వారు కుమ్మర మాన్యం భూమిని కబ్జా చేయడంపై వచ్చేనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు మర్రిపాడు తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు సుమన్ ప్రజాపతి తెలిపారు. నెల్లూరులోని ప్రెస్ క్లబ్లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం గ్రామాల్లో కుమ్మర మాన్యాలను ఇచ్చిందన్నారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో కూడా కుమ్మర మాన్య కింద మూడు ఎకరాల 32 సెంట్ల భూమిని ఇచ్చిం దన్నారు. కుమ్మర్లు సైతం ఆ భూమిని సాగు చేసుకోవడానికే అర్హులు తప్ప అమ్మేదానికి కాదన్నారు. ఆ గ్రామంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు తండ్రీ కొడుకులు ఆ భూమిని తమ పలుకుబడితో ఆక్రమించి వన్ బి అడంగల్లో తమ పేరు చేర్చుకుని అక్రమంగా పాస్ పుస్తకాన్ని పొందారన్నారు. స్థానిక కుమ్మర్లు తహసిల్దార్ను సంప్రదిస్తే కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారన్నారు. అనంతరం కలెక్టర్ను సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దాంతో ఈ సమస్యను సమాజం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో వచ్చే నెల జూలై 10వ తేదీన ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఆ గ్రామ కుమ్మరులకు జిల్లాలోని కుల సంఘాల వారు, కుల బంధువులు అండగా నిలబడాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మోచర్ల మధు ప్రజాపతి మాట్లాడుతూ జిల్లాలోని కుమ్మర కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆ రోజు ఆ నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కుమ్మర యువసేన మర్రిపాడు మండల అధ్యక్షుడు మధుబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్తో కలిసి డిఆర్ఓ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు టౌన్, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 1వ తేదీన చిల్లకూరు మండలం, పొన్నపరవారిపాలెంలో పర్యటించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. జులై 1న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా..సోమవారం చిల్లకూరు మండలం, పున్నపు వారిపాలెంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఎస్పి అజిత వేజెండ్ల, జేసి మొగిలి వెంకటేశ్వర్లులతో కలసి ఏర్పాట్లపై కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగునీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్ఠంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం :**

అంతకుముందు పున్నపువారిపాలెం, ఓడూరు, రెట్టపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు నూతన సర్వీసును గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్తో కలసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు.

కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నాగరాజ కుమారి, కిరణ్ కుమార్, డిపివో వసుమతి, పౌర సరఫరాల శాఖ డీఎం అర్జున రావు, డిఎస్ఓ పుల్లయ్య, డీఎస్పీ గిరిధర్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగలో ఆయుష్ శాఖ ప్రత్యేక వైద్య సేవలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరం రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. రొట్టెల పండుగ సం దర్భంగా ఆయుష్, యునాని, హోమియోపతి వైద్య సేవలను ప్రత్యేక స్టాల్ ద్వారా అందిస్తున్నారు. ఈ నెల 26వ తేదీన రొట్టెల పండుగ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిరోజూ సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేస్తున్నారు. సుదూర ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు కడుపునొప్పి, అజీర్తి, జ్వరం, ఒళ్లు నొప్పులు, తల తిరగడం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలకు తక్షణ చికిత్స అందించి ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్లు సరళ హెబ్సిబా, ముదిగొండ శ్రీనివాసరాజు, జ్ఞాన ప్రసూన, వినోద్ బాబు, సుధారాణి, జాకీరుద్దీన్, హరిత, అబ్దుల్ రజాక్, కోమలి తదితరులు సేవలందిస్తూ భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. రొట్టెల పండుగ ముగిసే వరకు ఈ వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగనున్నట్లు జిల్లా ఆయుష్ శాఖ అధికారులు తెలిపారు.

# పెందుర్తి జోన్ 88 వ వార్డు పరిధిలో జూలై 1, 2 పలు ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకు అంతరాయం

## - జీవీఎంసీ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖ నగర పాలక సంస్థ పెందుర్తి జోన్ పరిధిలోని 88వ వార్డుకు త్రాగునీ టిని సరఫరా చేస్తున్న అగనంపూడి నుండి దువ్వాడ వెదుళ్ళ నరవ మంగళపాలెం రిజర్వాయర్లకు నీటిని చేరవేసే ప్రధాన పైప్లైన్ మరమ్మత్తు పనులు 88వ వార్డులో జరుగుతున్నందున జులై 1, 2 తేదీలలో దిగువ తెలుపబడిన ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సంతోషి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 88వ వార్డు పరిధిలోని మంగలపాలెం, దువ్వాడ, వెదుళ్ల నరవ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజలకు కలిగే అసౌకర్యానికి నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ తరపున కోరుతున్నట్లు ఆమె తెలిపారు. అత్యవసర అవసరాల కోసం ఆయా ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వాటర్ ట్యాంకుల ద్వారా నీరు అవసరమైన వారు పెందుర్తి జోన్ నీటి సరఫరా విభాగం 88వ వార్డు ఇంచార్జ్ సహాయక ఇంజనీరు ఫోన్ నెంబర్ 88971 00593 నందు సంప్రదించాలని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వహక ఇంజనీరు తెలిపారు.

### ఉత్తమ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పట్టణ కార్యదర్శిగా సోషల్ వర్కర్ షేక్ ఖలీల్ షేక్ సర్దార్

**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సోషల్ వర్కర్ షేక్ ఖలీల్ షేక్ సర్దార్ని వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పట్టణ కార్యదర్శులుగా నియమస్తూ వారికి ఉత్తమ సేవ పురస్కారంను రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ చేతుల మీదగా, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జూల్ ఫకర్, ప్రధాన కార్యదర్శి విష్ణు, తోటి సభ్యులు ముని గోవిందు, చెంచు రత్నం, కృష్ణ, శివ విష్ణు, శిరీష, మానస, అపర్ణ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## - ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రజల సంక్షేమము అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని ఆ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తు న్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎన్ని కలకు ముందు పర్యటనకు వచ్చినప్పుడు విందూరు రోడ్డు అద్వా నంగా ఉందని ప్రజలు తెలియజేశారని కూటమి ప్రభుత్వం వస్తే రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామని ఇచ్చిన హామీ మేరకు ఏడు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునిల్ కుమార్ వెల్లడించారు. గూడూరు మండలం విందూరు గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక మధు రెడ్డి కాలనీ వద్ద ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ శంకుస్థాపన చేశారు స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ విందూరు రోడ్డు అద్వాన స్థితిలో ఉందని గత వైసీపీ ప్రభు త్వంలో తట్ట మట్టి కూడా వేయలేదని గుర్తు చేశారు ఎన్నికలకు ముందు ప్రచారానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణం గురించి ప్రజలు తెలియజేశారని కూటమి ప్రభుత్వం వస్తే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చామని అన్నారు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తున్నామని ఈ చుట్టుపక్కల గ్రామాల వారందరికీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అభివృద్ధిని చూసి మాట్లాడాలని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర పార్టీ కార్యదర్శిమట్టం శ్రావణి రెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం, రహీం, తిరుపతి పార్లమెంటు జిల్లా టిడిపి కోశాధికారి గుండాల భారతి, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, శ్రీదేవి, సుబ్బమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడబలిజ కుటుంబానికి అండగా వాసుపల్లి దాతృత్వం

## - దహన ఖర్చులకు రూ. 10,000 సాయం చేసిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గ పేదల పాలిట ఆపద్బాంధవుడు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. 34వ వార్డు అచ్చియమ్మ పేట వాడబలిజ వర్గానికి చెందిన పిరిపిల్లి అప్పా రావు భార్య పిరిపిల్లి యర్రమ్మ దహన ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ 10,000/-లు ఆర్థిక సహాయం చేశారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిందని స్థానిక 34వ వార్డు స్థానిక నేతలు ద్వారా విషయం తెలుసుకొని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో ధైర్యం నింపారు. ఇంటి దీపం ఆరిపోవడం అంటే ఎవరు ఆ లోటు పూడ్చలేనిది అన్నారు. ఎటువంటి సహాయానికైనా తాను అందుబాటులో ఉంటానని అధైర్య పడకుండా జీవితాన్ని ముందుకు సాగించాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితుడు అప్పారావు మాట్లాడుతూ పిలిచిన వెంటనే పలికే ఒకే ఒక్క నాయకుడు తమ వాసుపల్లి గణేష్ కుమార్ అని కొనియాడారు. తమ కులానికి చెందిన వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గ పేదల బంధువుగా అందర్నీ ఆదుకోవడం గర్వకా రణం అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కార్యక్రమంలో స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, స్టేట్ మహిళా నాయకురాలు రిసు అనురాధ, వైస్సార్సీపీ జిల్లా మత్స్యకర ప్రెసిడెంట్ వాసుపల్లి ధనరాజు, జిల్లా స్టూడెంట్ సెల్ ఉపాధ్యక్షులు గరికిన వెంకటేష్, జిల్లా వాలంటరీ విభాగం ఉపాధ్యక్షులు దూడ అప్పురావు, వైట్, వార్డ్ నాయాకులు ఉమ్మిడి రాజేష్, ఫిష్ మార్కెట్ ప్రెసిడెంట్ వాసుపల్లి నారాయణ, 34వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పోట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# యువత కలలు సాకారం చేస్తున్న "వాసంశెట్టి"

**- జాబ్ మేళాల్లో సత్యం వాసంశెట్టి పౌండేషన్ సరికొత్త రికార్డు - యువత ఆశాకిరణం మంత్రి సుభాష్ - నిరుద్యోగుల జీవితాల్లో జాబ్‌ల వెలుగులు**






నేనెంతో చదివాను, కలలు కన్నాను,
రేపటి కోసం ఈ రోజు పోరాడాను.
కానీ, ఈ రోజు చేతిలో ఖాళీ కాగితం,
భవిష్యత్తు తెలియని గమ్యం.
చుట్టూ ఉన్నవారు అడుగుతారు,
"ఏం చేస్తున్నావు?" అని ప్రశ్నిస్తారు.
"చదువుకున్నాను" అనడానికి సిగ్గు,
చేసే పని లేదు, బ్రతుకంతా అప్పు.

ఇది ఒకప్పటి నిరుద్యోగుల ఆవేదన. కాని వారి కన్నీళ్ళను తుడుస్తూ నేటి సమాజంలో తలఎత్తుకుని తిరిగేలా చేస్తున్నది సత్యం వాసంశెట్టి ఫౌండేషన్. కోనసీమ జిల్లా రామ చంద్రపు రానికి చెందిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఇప్పటివరకు 45 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది. ఇన్ని జాబ్ మేళాలు నిర్వహించి రాష్ట్రంలోనే సత్యం వాసంశెట్టి పౌండేషన్ సరికొత్త రికార్డును నెలకొల్పింది. నిరాశ, నిస్ప్రహలో ఉన్న నిరుద్యోగ యువతకు చేదోడుగా నిలుస్తున్నారు రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ఒక అద్భుతమైన అవకాశాన్ని తీసుకువచ్చింది. చదువుకున్న ప్రతిభావంతులకు వారి సొంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. కష్టపడి చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం వస్తే.. ఆ కుటుంబంలో వెల్లివిరిసే ఆనందానికి అవధులు ఉండవు. గత రెండేళ్ళుగా 45 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మంది నిరుద్యోగుల కుటుంబాల్లో పౌండేషన్ వెలుగులు నింపింది. అర్హత కలిగిన అభ్యర్థులకు అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు చేయడం దీనిలోని అతిపెద్ద ఆకర్షణ. ఎంతోకాలంగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న వారికి ఇదొక సువర్ణావకాశమనే చెప్పాలి. మా బ్రతుకింతే ఇక ఉద్యోగం రాదని నిరాశతో కొట్టు మిట్టాడుతున్న యువతకు పౌండేషన్ ద్వారా తండ్రి తనయులు వాసంశెట్టి సత్యం, మంత్రి వాసంశెట్టి సుభాష్ బాసటగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడ జరగనన్ని జాబ్ మేళాలు ఒక్క రామచంద్రపురం నియోజకవర్గం లోనే నిర్వహించడం ఒక సరికొత్త రికార్డు. దేశం నలుమూలల నుంచి వందలాది కంపెనీలను జాబ్ మేళాలో భాగస్వాములను చేసిన ఘనత సత్యం వాసంశెట్టి పౌండేషన్‌కే దక్కుతుంది. కోనసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఈ పౌండేషన్ ఒక అద్భుతమైన అవకాశాన్ని తీసుకువచ్చింది. చదువుకున్న ప్రతిభావంతులకు వారి సొంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. నెలకొకసారి జరుగుతున్న జాబ్ మేళాలతో తమకు ఉద్యోగావకాశాలు తప్పక లభిస్తాయనే నమ్మకం నిరుద్యోగుల్లో కలిగింది.

ఉన్నత చదువులు చదివిన ఎంతో మంది యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారు. కొంతమంది మాత్రమే ఉద్యోగాలు సాధిస్తున్నారు. మిగిలినవారు నిరాశ చెందకుండా చూస్తూ చేయూతనిస్తూ వివిధ రంగాల్లో ఉపాధి పొందేలా ఉచిత శిక్షణ కూడా ఇస్తున్నారు. కేవలం ఉద్యోగం కోసమే ఎదురుచూడకుండా చేతి వృత్తులపై శిక్షణ ఇస్తూ నిరుద్యోగులు ప్రోత్సహిస్తున్న తీరు అమోఘం. యువతులకు కుట్టుమిషన్, బ్యూటీషియన్, మగ్గం, బ్యాగుల తయారీ, యువకులకు చరవాణులు, ద్విచక్రవాహనాల రిపేరింగ్, ఫోటోగ్రఫీ, కంప్యూటర్, తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందే వారికి ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. యువత ఖాళీగా ఉండకుండా ఇలాంటి శిక్షణలను సద్వినియోగం చేసుకుంటున్నారు. కొంతమంది స్వయం ఉపాధి పొందుతున్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. ఉపాధి శిక్షణ తమ జీవనోపాధికి ఉపయోగపడుతున్నదని, మా కల నెరవేరిందనే సంతోషం పలువురు నిరుద్యోగుల్లో కనిపించింది. యువత తమ కలల కొలువును సాధించుకోవడానికి ఇది ఒక చక్కన వేదికగా సత్యం వాసంశెట్టి పౌండేషన్ నిలిచింది. సత్యం వాసంశెట్టి పౌండేషన్ అంటేనే నిరుద్యోగులకు ఒక భరోసా, ధైర్యం. నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్ప్రహలతో పెడ మార్గాలు పట్టకుండా వారికి చేదోడుగా ఉండాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంకల్పించారు. తన కోనసీమ జిల్లాలో ప్రతి నిరుద్యోగి తన కాళ్ళ మీద తాను ఆధారపడే విధంగా చేయాలనే తపనతో తన తండ్రి పేరిట సత్యం వాసంశెట్టి పౌండేషన్ నెలకొల్పి జాబ్ మేళాలకు శ్రీకారం చుట్టారు. దేశంలోని అనేక ప్రముఖ కంపెనీల అధి పతులతో మంత్రి సుభాష్ నేరుగా మాట్లాడి వారిని రామచంద్రపురానికి తీసుకు రావడంలో కృతకృత్యులయ్యారు. అంతేకాదు నిరుద్యోగ యువతకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశాకిరణంగా నిలిచారు. మొదటి సారిగా జాబ్ మేళా నిర్వహించినప్పుడు హేళన చేసినవారు ఉన్నారు. పేరుకే జాబ్ మేళా కాని ఉన్నోడికే అవకాశాలు వస్తాయి కానీ పేదంటివారికి ఛాన్సు రాదని చాలామంది భావించారు. ఇవి ఆషామాషి జాబ్ మేళాలు కాదని రుజువు చేసి విమర్శకుల నోళ్ళు మూయించారు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అయితే వారి అంచనాలను తల్లక్రిందులు చేస్తూ అర్హత ఉంటే ఉద్యోగం వస్తుందనే నమ్మకాన్ని మొదటి జాబ్ మేళాతో రుజువు చేశారు. అంతే జిల్లాలోని నిరుద్యోగ యువతకు సత్యం వాసంశెట్టి పౌండేషన్ అంటే ఒక నమ్మకం కలిగింది. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏదైనా చెప్పారంటే ఆచరణలో చేసి చూపిస్తారనే ఆత్మవిశ్వాసం నిరుద్యోగ యువతలో ఏర్పడింది. ఒకే వేదికపై అనేక బహుళజాతి, ప్రైవేట్ సంస్థలను కలవడం, నేరుగా ఇంటర్వ్యూలు జరపడం వల్ల నిరుద్యోగుల్లో భయం తొలగిపోయి, భవిష్యత్తుపై నమ్మకం పెరగిందనే చెప్పాలి. వరుసగా 45 సార్లు జరిగిన జాబ్ మేళా ఇంటర్వ్యూలకు హాజరవడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ మెరుగై అభ్యర్థులు నైపుణ్యం సాధించగలిగారు.

నిరుద్యోగంతో పోరాడుతున్న యువత అవసరాలకు స్పందించడంలో సత్యం వాసంశెట్టి పౌండేషన్ అమూల్యమైన పాత్ర పోషిస్తున్నది. యువతకు మానసిక మద్దతు అందించడం నుండి ఇంటర్వ్యూలకు సిద్ధం కావడానికి వారికి సహాయం చేయడం వరకు, ఈ క్లిష్ట పరిస్థితిలో తమ కాళ్లపై తాము నిలబడటానికి ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతున్నది. రాష్ట్రంలో మరెక్కడ జరగని విధంగా రెండేళ్ళలో 45 జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి అభినందనీయం.

**ఎ.కొండబాబు,**
సెల్ : 9494408878

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan